# PHYSICS - FIELD TRIP (2021 - 2022)



రక్షణశాఖ కార్యాలయంలో విద్యార్థులు

## రక్షణశాఖలో సిటీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**దిశ,చార్మినార్ :** ప్రభుత్వ సిటీ కళాశాల శతవసంతాల వేడుకల్లో భాగంగా భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్, మిధానీ సంస్థల భౌతిక శాస్త్ర అధ్యాపకులు డా.వాసుదేవరెడ్డి, డా.చిన్నికృష్ణ ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనకు వెళ్లిన విద్యార్థులు భారత రక్షణ విభాగానికి చెందిన అగ్ని, నాగ, వరుణ వంటి వివిధ క్షిపణుల నిర్మాణం, వాటి పనితీరు గురించి అవగాహన పొందారు. కాగా, కళాశాల ప్రధానాచార్యులు డా.బాలభాస్కర్, భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డా.నయన వినోది.. విద్యార్థులను అభినందించారు.

# సిటీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం, ఫిసిటెక్ పరిశ్రమ మధ్య అవగాహనా ఒప్పందం



నవతెలంగాణ-ధూల్‌పేట్

సిటీ కళాశాల శతాబ్ది వేడుకల్లో భాగంగా భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త శ్రీనివాసరావు ఉపగ్రహాల ద్వారా సమాచార విశ్లేషణ అనే అంశం పై ప్రసంగించారు. ప్రముఖ భౌతిక శాస్త్ర ప్రయోగశాల పరికరాల తయారీ సంస్థ ఫిసిటెక్‌తో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బాల భాస్కర్, ఫిసిటెక్ సంస్థ ప్రతినిధులు నరేందర్‌రెడ్డి వెంకటేశ్వర్లు అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని తెలిపారు. దీనివల్ల తృతీయ సంవత్సర విద్యార్థులకు ఫిసిటెక్ సంస్థలో ప్రాజెక్టు చేసే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా డాక్టర్ నయన వినోదిని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ చిన్నికృష్ణ, సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

Fri, 19 November 2021
https://epaper.navatelangana.com/c/64430188

సిటీ కళాశాల

## విద్యార్థుల క్షేత్ర పర్యటన



బీడీఎల్‌ను సందర్శిస్తున్న విద్యార్థులు

చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాల శత వసంతాల వేడుకల్లో భాగంగా భౌతికశాస్త్ర విభాగానికి చెందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు భారత్ డైనమిక్ లిమిటెడ్, మిధాని సంస్థలకు భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ చిన్నికృష్ణ ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనకు వెళ్లారు. భారత రక్షణ విభాగానికి చెందిన అగ్ని, నాగ, వరుణ వంటి వివిధ క్షిపణుల నిర్మాణం, పనితీరు గురించి తెలుసుకున్నారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బాలభాస్కర్, భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నయన వినోదిని అభినందించారు.

సాక్షి హైదరాబాద్
Fri, 17 December 202
https://epaper.sakshi



ఒప్పంద పత్రం చూపుతున్న ప్రతినిధులు

## అవగాహన ఒప్పందం

శ, చార్మినార్: సిటీ కళాశాల శతాబ్ది వేడుకలలో భాగంగా ౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా ప్రముఖ శాస్త్రవేత్త శ్రీనివాసరావు ఉపగ్రహాల ద్వారా సమాచార విశ్లేషణ అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం ప్రముఖ భౌతిక శాస్త్ర ప్రయోగశాల పరికరాల తయారీ సంస్థ ఫిసిటెక్‌తో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్, ఫిసిటెక్ సంస్థ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. దీనివలన తృతీయ సంవత్సర విద్యార్థులకు ఫిసిటెక్ సంస్థలో ప్రాజెక్టు చేసే అవకాశం లభిస్తోంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయనవినోదిని, కళాశాల భౌతిక శాస్త్రవిభాగ అధ్యాపకులు డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ చిన్నికృష్ణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

దిశ
Fri, 19 November 2021
https://epaper.dishadaily.com/c/64428358

# సిటీ కళాశాల భౌతికశాస్త్ర విభాగంతో 'పిసిటెక్' ఒప్పందం

చార్మినార్ : భౌతిక శాస్త్ర ప్రయోగశాల పరికరాల తయారీ సంస్థ పిసిటెక్‌తో గురువారం సిటీ కళాశాల భౌతికశాస్త్ర విభాగానికి అవగాహన ఒప్పందం కుదిరిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలభాస్కర్ పేర్కొన్నారు. దీంతో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఫిసిటెక్ సంస్థలో ప్రాజెక్టు చేసే అవకాశం లభిస్తుందన్నారు. డాక్టర్ నయన వినోదిని, భౌతికశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ చిన్నికృష్ణ, సుదర్శన్ తదితరులున్నారు.